# ప్రజల మాట ప్రగతి బాట

# జహీరాబాద్ నియోజకవర్గం


జహీరాబాద్ : బీఆర్ఎస్‌లో చేరిన మొగుడంపల్లి మండలం మాడ్గికి చెందిన కాంగ్రెస్ నాయకులు


మొగుడంపల్లి మండలం గొటిగార్‌పల్లిలో టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్

## కాంగ్రెస్‌కు ఓటేయొద్దు.. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

# కష్టాలు పడొద్దు

- కష్టాల పాల్జేసే కాంగ్రెస్ వద్దేవద్దు..
- కరుణించే బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- స్థానికేతరులకు ఓటుతో బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, కార్పొరేషన్ చైర్మన్లు తన్వీర్, నరోత్తం

జహీరాబాద్/ కోహీర్/ న్యాల్‌కల్, నవంబర్ 14 : జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి, కష్టాలు తెచ్చుకోవద్దని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు సూచించారు. మొగుడంపల్లి మండలంలోని ధనసిరి, మాడ్గి, ఖాంజామాల్‌పూర్, గోపన్‌పల్లి, అసద్‌గంజ్ గ్రామాల్లో మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ధనసిరి, మాడ్గి, గొటిగార్‌పల్లి, ఖాంజామల్‌పూర్ గ్రామాలకు సమీపంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన గ్రామాలు ఉన్నాయి.. అక్కడ వ్యవసాయనికి ఎన్ని గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నారు? అనే విషయాన్ని తెసుకుని, ఓటు వేయాలని సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదని ప్రశ్నంచారు. కర్ణాటకలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎలా అమలు చేస్తారని? ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తు కు ఓట్లు వేసి స్థానికేతరులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ధనసిరి, మాడ్గి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.

### రూ.400 గ్యాస్ సిలిండర్

మహిళలపై ఆర్థికభారం తగ్గించడానికి రూ.400లకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేస్తారన్నారు. ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమాతో రూ. 5 లక్షల ఆర్థికసాయం చేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తామన్నారు. అన్నపూర్ణలో సన్నబియ్యం సరఫరా చేస్తామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ.3 వేలు చెల్లిస్తారన్నారు. బీఆర్ఎస్ అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి మాణిక్‌రావును గెలిపించాలన్నారు. ప్రచారంలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ తన్వీర్, రైల్వేబోర్డు సభ్యుడు షేక్ ఫరీద్, టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్, నాయకులు విజయ్ మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, సంజీవరెడ్డి, నారాయణ, చిరంజీవిప్రసాద్, దనసిరి సర్పంచ్ రాజు, మాడ్గి ఎంపీటీసీ షకిల్, గొటిగార్‌పల్లి సర్పంచ్ పెంటప్ప, నాయకులు సంజీవ్ పవార్, తిమోతి పాల్గొన్నారు. మొగుడంపల్లి మండలం గొటిగార్‌పల్లిలో మాణిక్‌రావుకు మద్దతుగా టెలికాం బోర్డు సభ్యుడు పవార్ శంకర్‌నాయక్ ప్రచారం చేశారు.


కోహీర్ : దిగ్వాల్‌లో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు


మొగుడంపల్లి మండలం మాడ్గి గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్

### కోహీర్ మండలంలో ఇంటింటి ప్రచారం

బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపించాలని కోహీర్ మండలంలోని దిగ్వాల్, మనియార్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విఠల్‌రెడ్డి, రియాజ్, కిరణ్, ఎంపీటీసీ బక్కారెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

### ఊరూరా గులాబీ శ్రేణుల ప్రచారం

న్యాల్‌కల్ మండలంలోని శంశోల్లాపూర్, వడ్డి, రాంతీర్థం, మల్గి, రత్నాపూర్ తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరించి, కారు గుర్తుకు ఓటేసి, మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, నర్సింహరెడ్డి, భాస్కర్, బస్వరాజ్‌పాటిల్, పాండురంగారావుపాటిల్, మారుతీయాదవ్ పాల్గొన్నారు.


జహీరాబాద్ : మొగుడంపల్లి మండలం గొటిగార్‌పల్లిలో..


న్యాల్‌కల్ : మల్గి గ్రామంలో టీ విక్రయిన్న నాయకులు


మొగుడంపల్లి మండలం గోటిగార్‌పల్లిలో మహిళల సంబురం

## ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ


న్యాల్‌కల్ : గుంజోట్టిలో చిట్టీలను అందజేస్తున్న బీఎల్‌వోలు

న్యాల్‌కల్/ కోహీర్, నవంబర్ 14 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన పోల్ స్లిప్పులను(చిట్టీ) పంపిణీ చేస్తున్నట్టు తహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం న్యాల్‌కల్ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి పోల్‌స్లిప్పులను పంపిణీ చేస్తున్నారు. మండలంలో 37 గ్రామపంచాయతీ పరిధిలోని 64 పోలింగ్ కేంద్రాల్లో 47,447 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. ఓట్లరందరికీ పోల్‌స్లిప్పులను బీఎల్వోలు ఇంటికి వచ్చి పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

కోహీర్ మండలంలోని ఆయా గ్రామాల్లో సంబంధిత బీఎల్వోలు ఓటరు జాబితాలో ఉన్నవారికి ఓటరు స్లిప్పులు అందజేశారు. ఒక ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు? అనే విషయాన్ని ఓటరు జాబితా ద్వారా బీఎల్వోలు వివరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని బీఎల్వోలు సూచించారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి

కోహీర్, నవంబర్ 14 : మండలంలోని ఆయా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ మాధవి కోరారు. మంగళవారం కోహీర్ పట్టణంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాధవి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో సుజాతనాయక్, ఎంపీవో రఘు, ఎంపీటీసీలు మల్లన్న, లావణ్య, అనిత, బక్కారెడ్డి, భీమ్‌సింగ్, రత్నయ్య పాల్గొన్నారు.

## 16న మంత్రి ప్రచారం

- హద్నూర్‌లో ప్రచార సభకు ముమ్మర ఏర్పాట్లు
- ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

న్యాల్‌కల్, నవంబర్ 14 : మండలంలోని హద్నూర్ గ్రామంలో ఈ నెల 16న నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు ప్రచార సభను విజయవంతం చేయాలని బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ కోరారు. మంగళవారం మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ప్రచార సభ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీంధర్, వైస్ ఎంపీపీ గౌసుద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, బక్కారెడ్డి, సంగారెడ్డి, మహేశ్, స్వామిదాస్, నింగప్ప, సాల్మన్, సునీల్, శివానంద్, షకీల్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆరోగ్య మహిళ’తో మెరుగైన సేవలు

- వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలన


న్యాల్‌కల్ పీహెచ్‌సీలో వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి

న్యాల్‌కల్, నవంబర్ 14 : ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ‘ఆరోగ్య మహిళ ’ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి తెలిపారు. న్యాల్‌కల్ మండలకేంద్రంలోని పీహెచ్‌సీతోపాటు మిర్జాపూర్(బి) ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను సందర్శించారు. ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది, రోగులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రాల్లో అమలు చేస్తున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతాశిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఇప్పటికే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు క్యాన్సర్, గర్భకోశ, మూత్రకోశ, బీపీ, షుగర్, రక్తహీనత వ్యాధులకు సంబంధించి ఉచిత పరీక్షలు చేస్తారని అన్నారు. చెప్పుకోలేని వ్యాధులు ఉంటే ఆరోగ్యకేంద్రానికి వచ్చి వైద్యాధికారులను సంప్రదించి వైద్యసహాయం పొందవచ్చన్నారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఇతర దవాఖానలకు తరలిస్తారని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలకు చెందిన మహిళలందరూ ‘ఆరోగ్య మహిళ’ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ నెల 30న ఎన్నికల సందర్భంగా ఓటర్లకు వైద్యసేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు నృపేన్‌చక్రవర్తి, శ్వేతప్రియా, గణపతిరావు, సిబ్బంది మొగులయ్య, మార్త, మల్లికార్జున్, శ్యామల పాల్గొన్నారు.